# పల్లెల్లో కళ తప్పిన సంక్రాంతి

ప్రజాశక్తి-సి బెళగల్

సరయిన పంటలు చేతికి రాక సంక్రాంతి పండుగ కళ తప్పింది. ఆహార పంటల కంటే రైతులు వాణిజ్య పంటల వైపు ఎక్కువగా మొగ్గు చూపడం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. దాంతో పాటు వ్యవసాయం మనుషులు కాకుండా యంత్రాలతో చేయడం వలన పల్లెల్లో అంత సందడి లేదు. దీంతో పశ్చిమ ప్రాంతం నుంచి మనుషులంతా వలసలు వెళ్లడం, ఇళ్లవద్ద ముసలి ముతక మాత్రమే ఉంటున్నారు. కర్నూలు జిల్లా... కొంత తెలంగాణా ప్రాంతం ఈ పండుగను కీడు పండుగగా భావిస్తారు.....నేపథ్యంలో ప్రజాశక్తి సిబెళగల్ మండలం కంబదహాల్, సిబెళగల్ గ్రామాల్లో సందర్శించింది. సంక్రాంతిపై ప్రత్యేక కథనం.....

### దసరాకే కొత్తబట్టలు

దసరాకే కొత్తబట్టలు తెచ్చుకుంటాం. సంక్రాంతి పండుగ పండుగలా లేదు. రేషన్ షాపులో బియ్యం, కందిపప్పు, బెల్లం ఇవి ప్రతి నెలలాగే ఇచ్చారు. పిల్లలకు , పెద్దలకు ఎవ్వరికీ ఈ పండుగకు బట్టలు తెచ్చుకోం. ఈ సారి ఊర్లల్లో పెద్దగా పనులు కూడా లేవు...పని దొరికిన రోజే పండుగ అన్నట్లు మా జీవితాలుంటాయి. భార్యాభర్తలం ఇద్దరం పని చేస్తేనే తిండి లేదంటే పస్తులే....మాకు భూమి అలాంటివేమి లేదు....ఉన్నదాంట్లో ఈరోజు సజ్జరొట్టెలు చేసుకున్నాం. రేపు భక్షాలు చేసుకుంటాం. మూడోరోజు కరిపండుగ. ఏమయినా చేతినిండా డబ్బు ఉంటేనే పండుగ...రోజూ పని ఉంటేనే...ఈసారి అసలు పండుగాలేదు.....

**- లక్ష్మి, కూలి, సి.బెళగల్.**

### ఆ రోజుల్లో ఉన్న సందడి లేదు

నాపెళ్లయిన కొత్తలో ఐదారుగురు జీతగాళ్లు ....ఇంటినిండా పిల్లపాపలతో సంక్రాంతి సంబరాలు చేసుకునే వాళ్లం. పంటలు ఎక్కువగా వరి, జొన్న, వేరుశనగ వేసేవాళ్లం. అధిక ఆదాయం కోసమని పత్తి, మిరప, మొక్కజొన్న , పండ్లతోటలు వాణిజ్యం పంటలు సాగు చేస్తున్నాం. ఇప్పటికీ ఈసారి ఏపంట చేతికి రాలేదు. మాకుండే 23 ఎకరాలు కౌలుకు ఇచ్చాం. మిరప, మొక్కజొన్న, పత్తి సాగు చేశాం. పత్తిపూర్తిగా పోయింది. మిగతా పంటలు కూడా దిగుబడి లేదు. ఇప్పటికీ ఏపంట చేతికి రాలేదు. కొంత సజ్జలు వేయడం వల్ల సజ్జరొట్టెలు చేసుకున్నాం. మాకు ఇద్దరు పిల్లలు కూతురు పల్లవిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అమెరికాలో ఉంది. కుమారుడు వెంకట హిమాచల్‌రెడ్డి సాఫ్ట్‌వరేర్ గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఉన్నాడు. భోగిపండుగరోజు సజ్జరొట్టెలు, కలగూరకాయలు, పచ్చిపులుసు, బెల్లం అన్నం చేశాం. ఇంటిముందు ముగ్గులు వేశాం. పిల్లలతో ఉదయం ఫోన్లో మాట్లాడాం.. మళ్లీ ఫోను వస్తే మాట్లాడాలి. భార్యాభర్తలం ఇద్దరమే ఇంటివద్ద ఉన్నాం. గతంలో ఉన్న పండుగ సందడి లేదు. పనుల రిత్యా పిల్లలు దూరంగా ఉన్నారు.

**- శశికళ , జయరామిరెడ్డి, రైతు కుటుంబం కంబదహాల్.**

### కీడుపండుగ ఎందుకంటారంటే.....

సంక్రాంతి హిందువుల తొలిపండుగ కాని మన ప్రాంతంలో కీడు పండుగ అంటారు. ఎందుకంటే గతంలో శాస్త్రీయత అభివృద్ధి చెందిక ముందు... వ్యవసాయం అభివృద్ధి అయ్యే తొలిరోజుల్లో మకర సంక్రాంతికి ముందురోజుల్లో సూర్యుడు మకరాశిలోకి ప్రవేశించే రోజుల్లో విపరీతమైన చలి ఉండి. ముసిలివాళ్లు, అనారోగ్యంతో ఉండేవాళ్లు చనిపోయే వాళ్లు... దీంతో తల్లిదండ్రులు చనిపోయే వాళ్లకనుక పితృపక్షాలు అనే వాళ్లు తల్లిదండ్రులు చనిపోయిన రోజులుగా బాధతో జరుపుకునే వారు. వారికి తర్పణం వదిలే వాళ్లు బాధతో చేసేవారని పూర్వికులు చెబుతారు. అందుకే ఇక్కడి వాళ్లు కర్నూలు ఉమ్మడి జిల్లాలో తెలంగాణా కొంత ప్రాంతం కీడు పంగుడగా భావిస్తారు. ఎక్కువ మంది ఇప్పటికీ కీడు పండుగగా భావిస్తారు. కాలక్రమంలో చాలా మార్పులు వచ్చాయి. మూడురోజులు ఈపండుగ జరుపుకుంటారు. మొదటి రోజు బోగిమంటలు వేస్తారు. పిల్లలపై బోగిపల్లు, పూలు , చిల్లరనాణేలు వేస్తారు. అలా చేస్తే చిన్న పిల్లలపై ఉండే దిష్టి...దృష్టిదోషం పోతుందని నమ్ముతారు. ఈసీజన్‌లో భోగిపల్లు వస్తాయి అవితింటారు. ఆరోగ్యానికి కూడా మంచిది. కలకూర వంటలు, గాజరగడ్డతో కూర చేస్తారు. నువ్వులు కలిపిన సజ్జరొట్టెలు చేసుకుని తింటారు ఎందుకంటే చలినుంచి తట్టుకునే గుణం ఉండే ఆహారం కావడం వలన. పిల్లలకు నువ్వుపిండితో స్నానం చేయిస్తారు. ఇదికూడా యాంటి బ్యాక్టీరియాగా పని చేస్తుంది కాబట్టి....అన్నింటికి మించి ఇళ్లముందు ముగ్గులు వేస్తారు. గొబ్బెమ్మలు పెడుతారు. ఇది వారంరోజుల నుంచి కనబడుతుంది. రెండో రోజు బెల్లం అన్నం పిండి వంటలు, భక్షాలు చేస్తారు. కొత్త పంటలు వస్తాయి వాటితో చేసుకుంటారు. బాగా రుచిగా ఉంటాయి. గాలిపటాలను గాల్లోకి వదలడం లాంటివి చేస్తారు. ఇవి తెలంగాణా ప్రాంతంలో ఎక్కువగా చేస్తారు. మూడో రోజుజు కనుమ పండగ ఇది పశువుల పండుగ...పశువులను అలంకరిస్తారు. ఎద్దుల బండ్ల పందాలు, కోళ్ల పందాలు కూడా కొన్ని ప్రాంతాల్లో చేస్తారు. కనుమ పండుగ మాంసం, మసాల వంటలు వండుకోవడం చేస్తారు.. తొలిపండుగ కావడం వల్ల అల్లుళ్లను అత్తారింటికి పిలుస్తారు. కొత్తబట్టలు తెచ్చుకుంటారు. మూడు రోజులిలా సాగుతుంది. ఆంధ్రప్రాంతంలో దీనిని మరింత కలర్‌ఫుల్‌గా చేసుకుంటారు.

**- శ్రీనివాసులు, టీచర్, పోలకల్ ఎంపిపి స్కూలు.**

# సుందరయ్య గొప్ప ఆదర్శనీయుడు

**- సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో అంబులెన్స్ ప్రారంభం**

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప ఆదర్శనీయుడని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. శనివారం కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. అవ్వ సుబ్బమ్మ , అవ్వ బాల వీరారెడ్డి మంజులత వారు ఓమిని వాహనాన్ని సుందరయ్య స్ఫూర్తి కేంద్రానికి విరాళంగా ఇచ్చారు. వారికి బాలసుబ్బారెడ్డి, శశి రెడ్డి ,పుల్లారెడ్డి సహకారం అందించారు. ఈ వాహనాన్ని ఉచిత అంబులెన్స్‌గా తయారుచేసి ప్రజల సౌకర్యార్థం సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వారు అందుబాటులోకి తీసుకొచ్చారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన డిఆర్‌ఒ నాగేశ్వరరావు , రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య , ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ పాల్గొన్నారు. ఉచిత అంబులెన్స్ సేవలను డిఆర్‌ఒ నాగేశ్వరరావు ప్రారంభించారు. పుల్లయ్య జండా ఊపి వాహనాన్ని ముందుకు కదిలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వినోద్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు బ్రంహయ్య, అవోపా కార్యదర్శి యుగంధర్ బాబు, ప్రముఖ వ్యాపార వేత్త వాహిద్ వుస్సేన్, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, జిల్లా కార్యదర్శి జయరాజు, జిల్లా నాయకులు రవికుమార్, హేమంత్‌కుమార్, నవీన్ పాటి, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు, వెంకట్, బసవరాజు, తెలుగుదేశం పార్టీ కల్లూరు మండల అధ్యక్షులు రామాంజనేయులు, కర్నూలు టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామాంజనేయులు, మల్లెల పుల్లారెడ్డి, ఎఐబిఇఎ జిల్లా నాయకులు నాగరాజు, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ప్రతినిధులు ప్రసాద్ శర్మ, జె.ఎన్‌శేషయ్య, రంగస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, జిల్లా నాయకులు రామాంజనేయులు, నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు, ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఏ. సుభాన్, ఎక్బాల్ వుస్సేన్, గార్గేయపురం సర్పంచి ఏసేపు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకష్ణ, సిఐటియు నాయకులు రాధాకృష్ణ, సాయిబాబా, విజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, నాగేష్, పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న డిఆర్‌ఒ నాగేశ్వర రావు

# వణికిస్తున్న చలి

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో చలి పంజా విసురుతోంది. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగింది. రెండ్రోజుల కిందట రాత్రివేళల్లోనే చలి ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉదయం కూడా ప్రభావం చూపుతోంది. రాత్రి 9 నుంచి ఉదయం 8 గంటల వరకు బయటికి రావాలంటే ప్రజలు గజగజ వణికిపోతున్నారు. తెల్లవారుజాము నుంచి రోడ్లను మంచు కప్పివేస్తోంది. గతేడాదితో పోలిస్తే 3 నుంచి 5 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత తగ్గడంతో జిల్లా వాసులను చలి గజ గజ లాడిస్తోంది. చలిలో ఎక్కువగా తిరిగితే జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. చలిలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. రాత్రి సమయాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఇంటి వద్దే ఉంటే మంచిదని చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు, ఆస్తమా, గుండె సంబంధ వ్యాధులు ఉన్న వాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. చలితో పాటు తెల్లవారుజామున మంచు ఎక్కువుగా ఉంటోంది. మంచులో రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వాకింగ్ చేసే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. చలి పెరుగుతుండటంతో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లోను ఉన్ని దుస్తుల దుకాణాలు వెలిశాయి. నేపాల్‌కు చెందిన వారు ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో టెంట్లు వేసుకుని ఉన్ని దుస్తుల అమ్మకాలు చేస్తున్నారు. ప్రజలు చలి తీవ్రతను తట్టుకునేందుకు స్వెటర్లు, మంకీ క్యాప్లను కొనుగోలు చేస్తున్నారు.

**ప్రయివేట్ దోపిడీ**

పండుగ సీజన్ వచ్చిందంటే ప్రయివేటు ఆపరేటర్లు వసూళ్ల పండగ చేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా బస్సుల ఛార్జీలను పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. సంక్రాంతి పండుగతో పాటు వరుస సెలువులు రావడంతో ప్రయివేటు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పర్సు ఖాళీ కాక తప్పడం లేదు. బస్సు రూటుతో పని లేకుండా చార్జీలను రెట్టింపు చేసేసారు. అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా ఛార్జీలను నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కష్ణా బోర్డు కోసం ఉద్యమం..**

ఒకప్పటి రాజధాని అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో గుంద్రేవులతో పాటు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం కర్నూలులోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. బోర్డు సాధన కోసం తీవ్ర ఉద్యమం చేసేందుకు ఉద్యమకారులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా జలాల నుంచి హంద్రీనీవా పథకం ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుంది. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సైతం నీటిని పంపుతున్నారు. రాయలసీమకు నీటి పంపిణీలో సమన్యాయం జరగాలన్నా, స్థానిక నీటి అవసరాలు గుర్తించాలన్నా బోర్డు కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయాలని సీమ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

**అవీ..ఇవీ..అన్నీ..**

సభలు, ర్యాలీలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని నిరసనలు తీవ్రమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. పౌర సరఫరా శాఖ హమాలీల కూలీ రేట్లు పెంచుతూ జీఓ విడుదల చేయాలని జిల్లా వ్యాప్తంగా హమాలీలు నిరసన దీక్షలు చేపట్టారు. వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నివాళులు అర్పించారు. పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగనన్న తోడు కింద మహిళలకు రుణాలను పంపిణీ చేశారు.




# భోగి మంటల్లో జిఓ 1 దహనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిఓ నెం.1 కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు భోగి మంటల్లో జిఓ కాపీలను దగ్ధం చేశారు. సిపిఐ నగర కార్యదర్శి పి.రామకష్ణారెడ్డి అధ్యక్షత జరిగింది.ఈ నిరసనలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవుల శేఖర్, ఎఐటియుసి సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప, రైతు కూలి సంఘం నాయకులు రామకష్ణారెడ్డి, సుంకన్న, డిటిఎఫ్ నాయకులు రత్నం ఏసేపు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జిఓ నెం.1ను తీసుకొచ్చి ప్రశ్నించే గొంతుకలను నొక్కేందుకే యత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో మేధావులు, ప్రజాసంఘాల బాధ్యులు అందరూ ఏకమై, వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. బ్రిటిష్ కాలం నాటి నిబంధనలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడం నిలిపివేయాలన్నారు. నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు,ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, మునిస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, డిహెచ్ పీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఎస్‌టిపిఐ నాయకులు బాషా, , తదితరులు పాల్గొన్నారు. వామపక్షాలు, టిడిపి , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జిఓ నెంబర్ 1 ప్రతులను దహనం చేశారు.

జిఓ నెంబర్ 1 పత్రులను దహనం చేసి నిరసన తెలుపుతున్న వామపక్ష ప్రజా సంఘాల నాయకులు

# కళ ప్రజల ప్రగతి కోసం

ప్రజాశక్తి- పత్తికొండ : కళ కళ కోసం కాదని, కళ ప్రగతి కోసం, ప్రజల కోసమని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. శనివారం పత్తికొండలోని ఈశ్వర్ రెడ్డి భవనం నుంచి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా కళాకారులతో నాలుగు స్తంభాల కూడలి దగ్గర ప్రదర్శన చేపట్టారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్రాంతి సంబరాలలో గురవయ్యలు, ప్రజానాట్యమండలి ,డప్పు కళాకారులు ,బుర్రకథలు, హార్మోనిస్టులు వివిధ రకాలకు చెందిన కళాకారులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఎగరాలి ఎగరాలి ఎర్రజెండా వాడ వాడ ఎగరాల జెండాపాటకు కళాకారులు ప్రేక్షకులను ఆనందంతో హోంత్తించారు. గురవయ్యల నత్యం ఆకట్టుకున్నాయి. కాశీ విశ్వనాథ అధ్యక్షతన ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు రాజు రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారులు కనుమరుగవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కళా రూపంలో ప్రజలకు వివరించి చైతన్య పరుస్తూ పిఎన్ఎం ముందుకు వెళ్తుందన్నారు. పిఎన్ఎం మండల కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు కాశి, సుల్తాన్, రైతు సంఘం నాయకులు గంగన్న, సిద్దయ్య గౌడ్, సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దస్తగిరి కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తరి రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రాజారెడ్డి

# ఉలిందకొండలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

బహుమతులు ప్రదానం చేస్తున్న జి.రామకృష్ణ

**సిఐటియు, రైతు సంఘం, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ**

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్ : కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామంలో ముగ్గుల పోటీలు శనివారం సిఐటయు, డివై ఎఫ్ఐ, రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ హాజరయ్యారు. సిఐటియు మండల కార్యదర్శి కె. మధు అధ్యక్షతన సంత మార్కెట్ ప్రాంతంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా 32 మంది పాల్గొన్నారు. 1000 మంది ప్రజలు వీక్షించారు. మొదటి బహుమతి ఇ. భార్గవి, రెండో బహుమతి జె. జీవనజ్యోతి, మూడో బహుమతి జి.మమత, నాలుగో బహుమతి వనజ దక్కించుకున్నారు. పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ ప్రైజులు అందజేశారు. విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. సిఐటియు, రైతు సంఘం, డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు. నిర్వాహకులను గ్రామ ప్రజలు అభినందించారు.

**ముగ్గుల పోటీలు**

**కర్నూలు కార్పొరేషన్:** కర్నూలు 19 ,20 వార్డులలో గణేష్ నగర్, సోమిశెట్టి నగర్ లో డివైఎఫ్ఐ ,ఐద్వా ,కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల ఫోటోలు నిర్వహించారు. మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా రమణమ్మ, రమాదేవి వ్యవహరించారు. ఐద్వా వార్డు కార్యదర్శి రుద్రమ్మ, సహాయ కార్యదర్శి జ్యోతి, ఐద్వా జిల్లా నాయకురాలు ఇఎల్ఎస్. రత్నమ్మ, సిపిఎం నాయకురాలు సీతమ్మ, సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, పార్టీ సభ్యులు శివకష్ణ, మాలిక్, వార్డు కార్యదర్శి బి. రాధాకృష్ణ పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న ఇఎల్ఎస్.రత్నమ్మ

ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# 35 వ వార్డులో క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గత నెలలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు వార్డ్ కార్పొరేటర్ కుమారి సాపురు మాధురి, నాయకులు సాపురు వీరయ్య ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా మొదటి బహుమతి రూ.30,000 లు దాత సాపురు వీరయ్య, రెండవ బహుమతి రూ 20,000 లు దాత 32 వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, మూడవ బహుమతి రూ 10,000లు దాత కుమ్మరి వెంకటేశ్వర్లు బహుమతులు ప్రదానం చేశారు. విన్నర్ కు ట్రోఫీని కర్నూలు చెఫ్స్ ఇలియాస్ అహమ్మద్, రన్నర్ కు ట్రోఫీని సుహైల్ అందజేశారు.

**34వ వార్డులో ముగ్గుల పోటీలు :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అర్బన్ 34వ వార్డులో కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 400 మంది మహిళలు పాల్గొన్నారు. అందులో గెలుపొందిన మొదటి బహుమతి విజేత రాజ్యలక్ష్మి కి డబల్ డోర్ ఫ్రిజ్, రెండవ బహుమతి వాషింగ్ మెషిన్, మూడవ బహుమతి 36 ఇంచెస్ ఎల్ఇడి టీవీ, మిక్సీలు, గ్రైండర్లు, ఈ పోటీలలో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అందజేశారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు గాజుల శ్వేతారెడ్డి, ఇప్పల నారాయణరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ కృష్ణమూర్తి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, గోపి, రాంబాబు పాల్గొన్నారు.

# 18న ఎపిఎన్‌జిఒ రాష్ట్ర స్థాయి ఎన్నికలు

**జిల్లా నుంచి ఉపాధ్యక్ష స్థానానికి పోటీ**

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 18న ఎపిఎన్‌జిఒ సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు జరుగుతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంగల్ రెడ్డిపేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్ లాల్ తో కలిసి మాట్లాడారు. ఎన్నికలకు కర్నూలు జిల్లా నుండి దాదాపుగా 300 మంది ప్రతినిధులు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కెసి శివారెడ్డిల ప్యానల్‌ను తాము సంపూర్ణంగా బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానానికి పోటీ పెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి మరోసారి పోటీ చేస్తున్నారన్నారు.

# నిరుపేదలకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ :

సంక్రాంతి పండుగ సందర్భంగా బుట్టా రేణుక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్టు సిబ్బంది శనివారం కర్నూలు నగరంలో పలువురు నిరుపేదలకు పండుగ సరుకులను పంపిణీ చేశామని బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత అన్నారు. మాజీ ఎంపీ, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు ప్రతి పేదవాడు భోగ భాగ్యాలతో భోగి, సంబరాలతో సంక్రాంతి , కమ్మనైన కనుమ పండుగ ఆనందంగా జరుపుకోవాలని, తన వంతు సహాయంగా ఆమె సూచనలతో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఈ సహాయాన్ని చేస్తున్నామని తెలిపారు. ఈ మేరకు నగరంలోని రహదారుల వెంబడి గుడిసెలలో నివసిస్తూ కనీసం రేషన్ కార్డు లేని వారిని, పేదలను గుర్తించి వారికి నెలకు సరిపోయే సరుకులను సుమారుగా50 కుటుంబాలకు అందజేశామన్నారు. నూతన సంవత్సర, సంక్రాంతి పండగలను పురస్కరించుకొని తన ఫౌండేషన్ ద్వారా గతంలో ముస్లిం, క్రైస్తవ పండుగలైన రంజాన్ క్రిస్టమస్‌కు సరకులు పేదలకు అందజేశామని తెలిపారు. నేడు హిందువులకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ పండగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా చేసుకోవాలనే ఆలోచనతో వారికి కావల్సిన నిత్యవసర సరుకులను బుట్ట ఫౌండేషన్ ద్వారా అందజేశామన్నారు.

# నగర తాగునీటికి రూ.10 కోట్లు

**-బాలసాయి బాబా ట్రస్టు భారీ విరాళం**
**-మేనేజింగ్ ట్రస్టీ రామరావు వెల్లడి**
**-పలు రకాల సేవా కార్యక్రమాలు చేసిన ట్రస్టు**
**-ఘనంగా బాలసాయి బాబా జన్మదిన వేడుకలు**

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : కర్నూలు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు జగన్నాథగట్టుపై నిర్మించే ఓవర్‌హెడ్ ట్యాంకుకు బాలసాయిబాబ ట్రస్టు ద్వారా రూ.10 కోట్ల విరాళంగా ప్రకటించారు. బాలసాయి బాబా 62వ జన్మదిన వేడుకలు కర్నూలు శ్రీనిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు శనివారం చేశారు. బాలసాయి బాబా మేనేజింగ్ ట్రస్టీ రామారావు మాట్లాడుతూ బాలసాయి బాబా 62వ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రపంచ శాంతి సదస్సు, దీన జనసేవలో భాగంగా ఓమిని హాస్పిటల్, ఆర్కెహాస్పిటల్, అమ్మ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితమెగా మెడికల్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. పేదలకు వారి జీవనోపాధికి మహిళలకు, పురుషులకు కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, తోపుడుబండ్లు, టీ క్యాంటిన్లు, మిక్సర్ గ్రైండర్స్, వికలాంగులకు ట్రై సైకిళ్ళు అందజేశామన్నారు. బాబా ఆశీస్సులకోసం వచ్చిన భక్తులకు 1000 మంది దాకా ప్రసాద వితరణ ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం ఈటివి పాడుతా తీయగా బృందంతో ఆర్కెస్ట్రా భక్తి పాటల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయన్నారు. ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 9 గంటలకు బలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రపంచ శాంతి సదస్సు, దీనజన సేవలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, ఎస్‌వి మోహన్ రెడ్డి సతీమణి విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే మాదనగోపాల్, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు నందిరెడ్డి సాయి రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయి జ్యోతిప్రజ్వలన చేశారు. నగర మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ కర్నూలు నగర ప్రజల దాహార్తి తీర్చేందుకు జగన్నాథ గట్టు ప్రాంతంలో నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి కావలసిన రూ.10 కోట్లు విరాళంగా అందించడం చాలా గొప్ప సేవ కార్యక్రమమని అన్నారు. బాలసాయి బాబా బతికి ఉంటే ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ నగరాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించేవారని ఆయన మన మధ్య లేకున్నా ట్రస్ట్ ద్వారా ఇంతటి సహకారాన్ని అందించిన ట్రస్ట్‌కు మున్సిపల్ కార్పోరేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాంపల్లి సేవ సమితి ఆధ్వర్యంలో బాలసాయి బాబా క్యాలెండర్ ఆవిష్కరించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు గోరంట్ల రమణ, బాలసాయి బాబా విదేశీ భక్తులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పేదలకు తోపుడు బండ్లను పంపిణీ చేస్తున్న మేయర్ బివై.రామయ్య

## నిరాశ్రయులను ఆదుకోవడంలో తృప్తి

**- టిడిపి 23వ వార్డు ఇన్‌ఛార్జీ జగదీష్**

**ప్రజాశక్తి - ఆదోని**

దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి వార్డు ఇన్‌ఛార్జీ జగదీష్

అనాథలు, నిరాశ్రయులను ఆదుకోవడం ఎంతో తృప్తినిస్తుందని టిడిపి 23వ వార్డు ఇన్‌ఛార్జీ డికె.జగదీష్ తెలిపారు. శనివారం పట్టణంలోని కెకె ఫంక్షన్ హాలులో అనాథ వసతి గృహంలోని 50 మంది అనాథలు, నిరాశ్రయులు, పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడారు. సాటి మనిషికి సహాయం చేయాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మార్ఫ్స్ బ్రిగ్ డియర్స్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు పత్తికొండ ఎం.అశోక్ కుమార్ ఈ కార్యక్రమం చేపట్టడం ఆయన ఉదారతకు నిదర్శమన్నారు. టిఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ మల్లికార్జున, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ స్థానాలను కురువలకే కేటాయించాలి

**- కురువ సంఘం జిల్లా అధ్యక్షులు దేవేంద్రప్ప**

**ప్రజాశక్తి - ఆదోని**

సమావేశంలో మాట్లాడుతున్న మాన్వి దేవేంద్రప్ప

రాబోవు మార్చిలో ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీ స్థానాలను కురువలకు కేటాయించాలని కురువ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిటీ ప్రెస్ కాంపౌండ్‌లో ఉన్న వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాల్లో ఒకరికి చొప్పున కురువలను ఎంపిక చేసి చట్ట సభలకు పంపాలని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసే అర్హత కురువ కులస్తులకు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కురువలకు అనుకున్నంత స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత కల్పించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే ఆయా పార్టీల అధినేతలకు వినతులు ఇచ్చామని వివరించారు. పెద్దకడబూరు మల్లికార్జున, భాను ప్రకాష్, వీరేష్, అంజినప్ప, నాగరాజు, మల్లేశప్ప, గంగ రావు ఉన్నారు.

## నిలిపేసిన రైళ్లను పునరుద్ధరించాలి

**- కాంగ్రెస్ నాయకులు నీలకంఠప్ప**

**ప్రజాశక్తి - ఆదోని**

సమావేశంలో మాట్లాడుతున్న నీలకంఠప్ప

కరోనా సమయంలో ఆదోని మార్గంలో నిలిపేసిన రైళ్లను పునరుద్ధరించాలని కాంగ్రెస్ ఆదోని నియోజకవర్గ బాధ్యులు నీలకంఠప్ప కోరారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆదోని నుంచి విజయవాడ, కొల్లాపూర్ ఎక్స్‌ప్రెస్, బసవ ఎక్స్‌ప్రెస్, గుల్బర్గా ప్యాసింజర్ రైళ్లు ఆదోని మీదుగా ప్రయాణించే విధంగా చేయాలని కోరారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతి రావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, సహాయ కార్యదర్శులు నిసార్ అహ్మద్, మద్దిలేటి, రాము పాల్గొన్నారు.

## 'నకిలీ'తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- రైతుసంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో నాయకులు**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఎపి రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, అయ్యప్ప డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అకాల వర్షాలు, కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. ఈనెల 26న దేశవ్యాప్తంగా రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని ర్యాలీని జయప్రదం చేయాలని తెలిపారు. రైతుసంఘం నాయకులు బాషా, ఖాసీం, ముని, తిక్కన్న, రహీం, ఏలియా, కమల్, రంగన్న, కర్ణ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్, డైరీనీ ఆవిష్కరిస్తున్న నాయకులు

# జిఓ 1ని రద్దు చేయాలి

**- వామపక్ష నాయకులు**
**- జిఓ 1 ప్రతుల దహనం**

**ప్రజాశక్తి - ఆదోని**

పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే జిఒ 1ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండ్ ఆవరణలో జిఒ ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి లింగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, టిఎన్‌టియుసి నాయకులు ఈరన్న, వీరేష్, మల్లికార్జున, మల్లి, లక్ష్మణ్, గోపాల్ మాట్లాడారు. బ్రిటీష్ కాలం నాటి చీకటి జిఒలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జారీ చేసి విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పాదయాత్ర నిర్వహించి స్వేచ్ఛగా ప్రజల్లో తిరిగి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేస్తున్న జిఒలను హైకోర్టు కొట్టు వేస్తున్నా గమనించకుండా మొద్దు నిద్ర వహించడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా జిఒ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు నాయకులు నిరసన చేపట్టారు. నాయకులు సుదర్శన్, తిప్పన్న, విజయ్, మణి, వెంకన్న, జగదీష్, నాగరాజు, కృష్ణమూర్తి ఉన్నారు.

ఆదోనిలో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

**ఎమ్మిగనూరు :** జగన్ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడు, సిపిఎం నాయకులు రాముడు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు రాజు విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయం ముందు జిఒ 1 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతులు వినిపించకుండా, ఉద్యమాలు నిర్వహించకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమాన్ని గాలికి వదిలేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. నాయకులు బాలరాజు, సత్యన్న, విజయేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో...

## సంక్రాంతి సంబరాలు- ముగ్గుల పోటీలు

**ప్రజాశక్తి - కౌతాళం**

భోగి మంటలు వేసిన ప్రజలు

మండలంలోని కుంభలనూరు క్యాంపులో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం తెల్లవారుజామున భోగి మంటలతో సంబరాలు ప్రారంభమయ్యాయి. అనంతరం 'మన గ్రోమోర్' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని యువతతో పాటు మహిళలు ముగ్గులు పోటీలో పాల్గొని తమ సత్తాను చాటుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అంతకుముందే పిండి వంటలతో, భోగి మంటలతో భక్తి శ్రద్ధలతో దేవాలయంలో పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, గ్రామ ప్రముఖులు శేషారావు, బుచ్చిరాజు, చక్రవర్తి, గ్రామ కార్య దర్శి యోగేశ్వ ర్ రెడ్డి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న సభ్యులు

## 'దళితులపై దాడులు అరికట్టాలి'

**ప్రజాశక్తి - ఆదోని**

దళితులపై అంతరానితనం, కులవివక్ష, దాడులను అరికట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందిమాడుగుల టిఎం.రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆదోనిలోని కార్యాలయంలో డీఎస్పీ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని డివిజన్ పరిధిలోని కామవరం, గురజాల, పెద్దగోనెహాల్, బినిగిరి, పెద్దహరివాణం, రామదుర్గం గ్రామాల్లో దళితులపై అగ్రకులానికి చెందిన వారు దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలపై పోలీసులు నిఘా ఉంచి దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. గురజాల గ్రామంలో బీసీ మహిళను ఫిజియోథెరపిస్ట్, దళిత యువకుడు బుడ్డన్న కులాంతర వివాహం చేసుకున్నాడని, అదే గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందినవారు పట్టపగలు బండరాళ్లతో బాది హత్య చేశారని తెలిపారు. చట్టాలపై దళితులకు అవగాహన కల్పించి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఎంఆర్‌పిఎస్ గోనెగుండ్ల మండల అధ్యక్షులు హనుమంతు మాదిగ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్సన్ మాదిగ, గోనెగుండ్ల మండల కార్యదర్శి బాలన్న మాదిగ పాల్గొన్నారు.

## కోటకొండలో ఆటల పోటీలు

**ప్రజాశక్తి - దేవనకొండ**

మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, వ్యకాస ఆధ్వర్యంలో శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. లోకల్ కబడ్డీ పోటీల్లో గెలపొందిన జట్లకు 1, 2, 3వ బహుమతుల కింద రూ.2500, రూ.1000 విలువ చేసే శ్రీజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా శ్రీరామ దేవాలయం ఆవరణలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యకాస మండల నాయకులు సూరి తెలిపారు.

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

# స్వర్ణ భవ్య మంత్రాలయ నిర్మాతగా పీఠాధిపతులు

**- అభివృద్ధి పనులు పరిశీలించిన శ్రీసుభుదేంద్రతీర్థులు**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు అభివృద్ధి పనులతో స్వర్ణ భవ్య మంత్రాలయ నిర్మాతగా నిలుస్తున్నారు. దాస సాహిత్య మ్యూజియం ఏర్పాటు, మధ్వ మార్గ పేరుతో నిర్మించిన కారిడార్ స్వర్ణ శోభితమై ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతోంది. శ్రీమద్ భాగవతంలోని కొన్ని సన్నివేశాలతో చిత్రలేఖనం ద్వారా విద్యుద్దీపాల అలంకరణతో తీర్చిదిద్ది స్వర్ణభవ్య మంత్రాలయ నిర్మాతగా చరిత్ర సృష్టించారని భక్తులు కొనియాడుతున్నారు. శనివారం భోగి పండగ సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సెంట్రల్ రిసెప్షన్ ఆఫీసు వెనుక అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటుతో, సోలార్ పవర్ ద్వారా వేడి నీటి సదుపాయంతో బెంగళూరుకు చెందిన భక్తుడు నిర్మిస్తున్న 102 గదుల సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం దోబీ మిషన్ ఏర్పాటు చేసిన షెడ్‌ను, శ్రీసుయతీంద్ర తీర్థుల 200 గదుల సముదాయాన్ని, సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు ఆడుకునేందుకు తయారవుతున్న మైదానం, అన్నపూర్ణ భోజనశాలలో భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ తీరును, వండిన పదార్థాలను, శ్రీమఠం వెనుక భాగంలో రూ.25 కోట్లతో రామాయణం గురించి తెలిపే విధంగా నిర్మిస్తున్న థ్రీమ్ పార్కును తనిఖీ చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులు కలిగి వెనుకబడిన వర్గాల భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు 200 ఎకరాల భూమిని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని తెలిపారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పీఠాధిపతులు

ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న నరసింహులు కుటుంబ సభ్యులు

## అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

**ప్రజాశక్తి-ఆలూరు**

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలూరు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి కీర్తిశేషులు పి.నరసింహులు కుటుంబ సభ్యులు రూ.55,116లను ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. కీర్తిశేషులు నరసింహులు భార్య సుశీలమ్మ, కుమారుడు, కోడలు అంజి, శ్వేత, మనవడు, మనవరాలు హర్ష, మోక్షితను ఆలయ కమిటీ సభ్యులు ఆశీర్వదించారు. దాత అంజి మాట్లాడుతూ... ఆలూరు హనుమాన్ సర్కిల్‌లో అత్యంత సుందరంగా నిర్మిస్తున్న 54 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు తమ కుటుంబం చిరు విరాళాన్ని పంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**- ఎస్ఐ విజయలక్ష్మి**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఇస్వీ ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఆదోని – సిరిగుప్ప రోడ్డులో ఉన్న రాయచోటి రామయ్య వేర్ హౌస్ వద్ద ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనదారులతో, వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఆటో కెపాసిటీ కంటే ఎక్కువ మంది ఎక్కితే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి సంయుక్త క్యాలెండర్ ఆవిష్కరణ

**హొలహర్వి :** మండలంలోని పచ్చారపల్లి గ్రామంలో వాల్మీకి నాయకులు, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ గాదిలింగ, భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు జనార్ధన ఆధ్వర్యంలో శ్రీవాల్మీకి మహర్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. శనివారం ఉప సర్పంచి మల్లికార్జున, దొడ్డ బసప్ప, గాదిలింగప్ప, గుమ్మనూరు లక్ష్మీకాంత్, దేవరాజు, నాగరాజు, రాజశేఖర్, హనుమంతు, శ్రీనివాసులు, దొడ్డప్ప గాదిలింగప్ప, లాలెప్ప, హుస్సేన్‌లు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఆదోని క్రాంతినగర్ మల్లికార్జున, కల్లుబావి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నీతి, నిజాయితీకి, ధైర్యానికి వాల్మీకులు పెట్టింది పేరని తెలిపారు. రాష్ట్రంలో వాల్మీకులు అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రతి జిల్లాకు రెండు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ చేయకపోతే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి

**- ఎస్ఐకి జై భీమ్ ఎంఆర్‌పిఎస్ ఫిర్యాదు**

**ప్రజాశక్తి - నందవరం**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలని జై భీమ్ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మండల ఇన్‌ఛార్జీ చిన్న పోతప్ప డిమాండ్ చేశారు. శనివారం చిక్కం జానయ్య మాదిగ ఆదేశాల మేరకు నందవరం ఎస్ఐ మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్‌ను గత 10 రోజుల క్రితం అసభ్యంగా మాట్లాడి, అవమానించిన రాయలసీమ యూనివర్సిటీ సూపరింటెండెంట్ ఇస్మాయిల్, ఫోన్‌లో రెచ్చగొట్టి మాట్లాడే విధంగా చేసి, రికార్డింగ్ చేసిన శ్రీనివాస్ రావుపై పోలీసులు నామమాత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇస్మాయిల్, శ్రీనివాస్ రావుపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి, ఉద్యోగం నుంచి శాశ్వతంగా బర్తరఫ్ చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. లేకపోతే జై భీమ్ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీని, నిందితుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షులు ఎర్రన్న, మండల నాయకులు భాస్కర్, కెవిపిఎస్ రాజు పాల్గొన్నారు.

### పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

**- ఎంపిపి జూటూరు హేమలత దంపతులు**

**ప్రజాశక్తి - చిప్పగిరి**

సంక్రాంతి పండగను మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎంపిపి జూటూరు హేమలత, ఆమె భర్త మారయ్య ఆకాంక్షించారు. శనివారం వారు చిప్పగిరిలో మాట్లాడారు. భోగి పండగ సందర్భంగా పలు గ్రామాల్లో ముగ్గుల పోటీల కోలాహలం నెలకొందని తెలిపారు. అలాగే జడ్‌పిటిసి విరుపాక్షి, వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణలు వేర్వేరు ప్రకటనల్లో మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని వారు పేర్కొన్నారు.

# సైకో పోవాలి.. సైకిల్ రావాలి

**- మాజీ ఎమ్మెల్యే బీవీ -భోగి మంటల్లో జిఒ 1 ప్రతులు దహనం**

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరులో జిఒ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి పోవాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న చంద్రబాబు నాయుడు రావాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని బీవీ నివాసం ముందు జిఒ 1 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతేడాది జరిగే సంక్రాంతి పండగ భోగి మంటల్లో చెడు పోయి మంచి రావాలని తెలిపారు. 'జగన్ పోవాలి.. సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు. ప్రశ్నించే వారిని పోలీసుల ద్వారా అక్రమ కేసుల్లో ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. కొండయ్య చౌదరి, సుందర్ రాజు, హుస్సేన్ పీరా, నజీర్ అహ్మద్, దయాసాగర్, మిఠాయి నరసింహులు, మల్లికార్జున, రామకృష్ణ నాయుడు, రంగస్వామి గౌడ్, కటారి రాజేంద్ర, ఉప్పర రవి, బోయ రంగన్న, భాస్కర్, గౌస్, ఈశ్వర్, సోమన్న, అంజి, వడ్డే కృష్ణ, దేవేంద్ర, జయన్న పాల్గొన్నారు.

**గోనెగండ్ల :** రాష్ట్రంలో ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద రోడ్డు షోలు, సమావేశాలు, నిరసనలను నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 1 ప్రతులను టిడిపి నాయకులు దహనం చేశారు. గోనెగండ్ల టిడిపి కార్యాలయం ఎదుట జిఒ ప్రతులను భోగి మంటల్లో వేసి టిడిపి నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ.జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టిడిపి నాయకులు బేతాళ బడేసా, శ్రీధర్ నాయుడు, తిరుపతయ్య నాయుడు, కులుమాల రాముడు, పూజారి చంద్ర, రంగస్వామి నాయుడు, రమేష్ నాయుడు, ఫక్రుద్దీన్, మదీనా, రాంపురం రఫీ, కాసీం, పూజారి రంగస్వామి పాల్గొన్నారు. **నందవరం** మండలంలో మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిఒ 1 ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. నందవరం, హాలహర్వి, మాచాపురం, మిట్టా సోమాపురం గ్రామాల్లో టిడిపి నాయకులు భోగి మంటల్లో జిఒ 1 ప్రతులను వేసి నిరసన చేపట్టారు. నందవరం షరీఫ్, తిమ్మన్న, దేవుళ్ల భీమన్న, తిమ్మరాజు, మల్లన్న, వీరాంజిని, ఉల్లిగడ్డల నాగప్ప, గొల్ల వెంకటేష్, కొత్తపల్లి వీరేష్, ఈరన్న, చాకలి శీను, వెంకటేష్, బసవన్న, మాచాపురం గ్రామ నాయకులు నరసింహారెడ్డి, దావీదు, చాంద్ బాషా, నబీసా, భరికి భీమన్న, కోదండ రాముడు, మాల కోటేష్, హాలహర్వి గ్రామంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, నాగరాజు, వెంకట్, రాముడు, గోవిందు, దుబ్బన్న, ముక్కరన్న, వెంకన్న, మిట్టా సోమాపురం వీరేష్, రామలింగడు, లింగన్న పాల్గొన్నారు.

**హోళగుంద :** హోళగుంద టిడిపి కార్యాలయం దగ్గర జిఒ 1 ప్రతులను టిడిపి ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ్ మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ రకంగా ఉన్నాయో ఒక్కసారి వైసిపి నాయకులు చూడాలని తెలిపారు. అరాచక శక్తులు న్యాయ వ్యవస్థపై దాడికి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. హక్కులను కాల రాసే హక్కు ఈ వైసిపి ప్రభుత్వానికి ఎవరిచ్చారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. టిడిపి సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, మర్రిస్వామి, తుబలం గాదిలింగ, జెపి.సురేష్, అయ్యప్ప, సింధూవాళ్లం మల్లి, టిడిపి యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మల్లికార్జున, సహాయ కార్యదర్శి సురేష్ శెట్టి పాల్గొన్నారు.

**దేవనకొండ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెచ్చిన చీకటి జిఒ 1ని వెంటనే ఉపసంహరించుకోవాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, నాయకులు బడి గింజల రంగన్న, ఉచ్చీరప్ప, మాలిక్ బాష డిమాండ్ చేశారు. జిఒ 1 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను కూడా దహనం చేశారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని నినాదాలు చేశారు. మాజీ ఎంపిటిసిలు రామారావు నాయుడు, వీరేష్, ఎంపిటిసి తిమ్మప్ప, సర్పంచులు భాస్కర్, నాగరాజు గౌడ్, మల్లయ్య, బండ్లయ్య, మస్తాన్, రాజా సాహెబ్, రాజగోపాల్ గౌడ్, నాగేశ్వరరావు, చాంద్ బాషా, సుధాకర్ పాల్గొన్నారు.

నందవరంలో దహనం చేస్తున్న మాధవ రావు దేశాయ్, నాయకులు

గోనెగండ్లలో జిఒ 1 ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

హోళగుందలో...

దేవనకొండలో...

## స్థానిక సమస్యలపై ఉద్యమం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు**

**ప్రజాశక్తి-ఆదోనిరూరల్**

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశులు

మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, మండల కార్యదర్శి కె.లింగన్న కోరారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో సాగు, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీలు, ఇల్లు, ఇళ్ల స్థలాలు లాంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని చెప్పారు. ఎస్ఎస్ ట్యాంకు ద్వారా తాగునీరు అందరికీ సక్రమంగా అందడం లేదని, ముఖ్యంగా నెమలికల్లు, కుప్పగల్లు స్కీముల ద్వారా ఎక్కువ గ్రామాలకు నీరు అందాల్సి ఉందని తెలిపారు. ఈ ఎస్ఎస్ ట్యాంకుల పరిధిలో ప్రత్యేక పైపులైన్లు వేయాలని కోరారు. మండలంలో ఎక్కువగా వర్షాధారంపై వ్యవసాయం సాగించాల్సి వస్తుందని, మేలిగనూరు దగ్గర వరద కాలువ నిర్మించి, ఆదోని కొండల్లో రిజర్వాయర్ నిర్మించి కనీసం ఒక్క పంటకైనా సాగునీరందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు లేక రోడ్లపైనే వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు ఉచ్చీరప్ప, మండల కమిటీ సభ్యులు శేఖర్, రామాంజనేయులు, బాషా, అయ్యప్ప, చిన్న తిక్కన్న, తిక్కప్ప, లక్ష్మన్న, శాఖ కార్యదర్శులు విరుపాక్షి, శ్రీనివాసులు, రంగనాథ, గోవిందు, హనీఫ్, ఏలియా పాల్గొన్నారు.

## అల్వాలలో అంబేద్కర్ విగ్రహానికి స్థల పరిశీలన

**ప్రజాశక్తి - గోనెగండ్ల**

సర్పంచికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మండలంలోని అల్వాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి స్థలాన్ని వైస్ ఎంపిపి వెంకటరామిరెడ్డి, సర్పంచి బాష గ్రామస్తులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అల్వాల గ్రామంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. ఇందుకు సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మానం చేయాలని కోరుతూ సర్పంచి బాషకు వినతిపత్రం అందజేశారు.

**NOTICE**

Global Agrigenetics

In order to make the indian farmers internationally competitive, Global Agrigenetics india Private Limited, brings to you the following 100% Water Soluble Mixture Fertilizers as per order dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers welfare, Govt of india, New Delhi.

| S.No. | Name of the Fertilizer | Total N(%) | Total P(%) | Total K(%) |
|---|---|---|---|---|
| 1 | 18:46:00 | 18 | 46 | 00 |
| 2 | 00:52:34 | 00 | 52 | 34 |
| 3 | 12:61:00 | 12 | 61 | 00 |

**Salient Features**
1. 100% Water Soluble
2. Improves the quality and yield of the produce
3. Suitable to use through drip irrigation and foliar application

**Packing: Available 100ml to 5lts.**
Supply and sales of above grades will be done after 15 days

**GLOBAL AGRIGENETICS INDIA PRIVATE LIMITED**
(A Subsidiary of Nuziveedu Seeds Limited Regd office: D.No. 5-97-5, Subeej house, 6/12, Brodipet, GUNTUR-522 002, A.P India

# భోగి మంటల్లో జిఓ నెంబర్ 1

డోన్‌లో జిఓ పత్రులను భోగి మంటల్లో కాలుస్తున్న నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తెచ్చిన ప్రజా వ్యతిరేక జిఓ నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో భోగి మంటల్లో కాలుస్తూ నిరసన తెలియజేశారు. ( వార్త 6లో..)

# పల్లెల్లో కళ తప్పిన సంక్రాంతి

**ప్రజాశక్తి-సి బెళగల్**

సరయిన పంటలు చేతికి రాక సంక్రాంతి పండుగ కళ తప్పింది. ఆహార పంటల కంటే రైతులు వాణిజ్య పంటల వైపు ఎక్కువగా మొగ్గు చూపడం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. దాంతో పాటు వ్యవసాయం మనుషులు కాకుండా యంత్రాలతో చేయడం వలన పల్లెల్లో అంత సందడి లేదు. దీంతో పశ్చిమ ప్రాంతం నుంచి మనుషులంతా వలసలు వెళ్లడం, ఇళ్లవద్ద ముసలి ముతక మాత్రమే ఉంటున్నారు. కర్నూలు జిల్లా... కొంత తెలంగాణా ప్రాంతం ఈ పండుగను కీడు పండుగగా భావిస్తారు.....నేపథ్యంలో ప్రజాశక్తి సిబెళగల్ మండలం కంబదహాల్, సిబెళగల్ గ్రామాల్లో సందర్శించింది. సంక్రాంతిపై ప్రత్యేక కథనం.....

### ఆ రోజుల్లో ఉన్న సందడి లేదు

నాపెల్లయిన కొత్తలో ఐదారుగురు జీతగాళ్ళ ....ఇంటినిండా పిల్లపాపలతో సంక్రాంతి సంబరాలు చేసుకునే వాళ్లం. పంటలు ఎక్కువగా వరి, జొన్న, వేరుశనగ వేసేవాళ్లం. అధిక ఆదాయం కోసమని పత్తి, మిరప, మొక్కజొన్న , పండ్లతోటలు వాణిజ్యం పంటలు సాగు చేస్తున్నాం. ఇప్పటికీ ఈసారి ఏపంట చేతికి రాలేదు. మాకుండే 23 ఎకరాలు కౌలుకు ఇచ్చాం. మిరప, మొక్కజొన్న, పత్తి సాగు చేశాం. పత్తిపూర్తిగా పోయింది. మిగతా పంటలు కూడా దిగుబడి లేదు. ఇప్పటికీ ఏపంట చేతికి రాలేదు. కొంత సజ్జలు వేయడం వల్ల సజ్జరొట్టెలు చేసుకున్నాం. మాకు ఇద్దరు పిల్లలు కూతురు పల్లవిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అమెరికాలో ఉంది. కుమారుడు వెంకట హిమాచల్‌రెడ్డి సాఫ్ట్‌వరేర్ గుజరాత్ రాష్ట్రం అహ్మాదాబాద్‌లో ఉన్నాడు. భోగిపండుగరోజు సజ్జరొట్టెలు, కలగూరకాయలు, పచ్చిపులుసు, బెల్లం అన్నం చేశాం. ఇంటిముందు ముగ్గులు వేశాం. పిల్లలతో ఉదయం ఫోన్లో మాట్లాడాం.. మళ్లీ ఫోను

వస్తే మాట్లాడాలి. భార్యాభర్తలం ఇద్దరమే ఇంటివద్ద ఉన్నాం. గతంలో ఉన్న పండుగ సందడి లేదు. పనుల రిత్యా పిల్లలు దూరంగా ఉన్నారు.

**- శశికళ , జయరామిరెడ్డి, రైతు కుటుంబం కంబదహాల్.**

### దసరాకే కొత్తబట్టలు

దసరాకే కొత్తబట్టలు తెచ్చుకుంటాం. సంక్రాంతి పండుగ పండుగలా లేదు. రేషన్ షాపులో బియ్యం, కందిపప్పు, బెల్లం ఇవి ప్రతి నెలలాగే ఇచ్చారు. పిల్లలకు , పెద్దలకు ఎవ్వరికీ ఈ పండుగకు బట్టలు తెచ్చుకోం. ఈ సారి ఊర్లల్లో పెద్దగా పనులు కూడా లేవు...పని దొరికిన రోజే పండుగ అన్నట్లు మా జీవితాలుంటాయి. భార్యాభర్తలం ఇద్దరం పని చేస్తేనే తిండి లేదంటే పస్తులే....మాకు భూమి అలాంటివేమి లేదు....ఉన్నదాంట్లో ఈరోజు సజ్జరొట్టెలు చేసుకున్నాం. రేపు భక్షాలు చేసుకుంటాం. మూడోరోజు కరిపండుగ. ఏమయినా చేతినిండా డబ్బు ఉంటేనే పండుగ...రోజూ పని ఉంటేనే...ఈసారి అసలు పండుగాలేదు.....

**- లక్ష్మి, కూలి, సి.బెళగల్.**

### కీడుపండుగ ఎందుకంటారంటే.....

సంక్రాంతి హిందువుల తొలిపండుగ కాని మన ప్రాంతంలో కీడు పండుగ అంటారు. ఎందుకంటే గతంలో శాస్త్రీయత అభివృద్ధి చెందిక ముందు... వ్యవసాయం అభివృద్ధి అయ్యే తొలిరోజుల్లో మకర సంక్రాంతికి ముందురోజుల్లో సూర్యుడు మకరాశిలోకి ప్రవేశించే రోజుల్లో విపరీతమైన చలి ఉండి. ముసిలివాళ్లు, అనారోగ్యంతో ఉండేవాళ్లు చనిపోయే వాళ్లు... దీంతో తల్లిదండ్రులు చనిపోయే వాళ్లకనుక పితృపక్షాలు అనే వాళ్లు తల్లిదండ్రులు చనిపోయిన రోజులుగా బాధతో జరుపుకునే వారు. వారికి తర్పణం వదిలే వాళ్లు బాధతో చేసేవారని పూర్వికులు చెబుతారు. అందుకే ఇక్కడి వాళ్లు కర్నూలు ఉమ్మడి జిల్లాలో తెలంగాణా కొంత ప్రాంతం కీడు పంగుడగా భావిస్తారు. ఎక్కువ మంది ఇప్పటికీ కీడు పండుగగా భావిస్తారు. కాలక్రమంలో చాలా మార్పులు వచ్చాయి. మూడురోజులు ఈపండుగ జరుపుకుంటారు. మొదటి రోజు బోగిమంటలు వేస్తారు. పిల్లలపై బోగిపల్లు, పూలు , చిల్లరనాణేలు వేస్తారు. అలా చేస్తే చిన్న పిల్లలపై ఉండే దిష్టి...దృష్టిదోషం పోతుందని నమ్ముతారు. ఈసీజన్‌లో భోగిపల్లు వస్తాయి అవితింటారు. ఆరోగ్యానికి కూడా మంచిది. కలకూర వంటలు, గాజరగడ్డతో కూర చేస్తారు. నువ్వులు కలిపిన సజ్జరొట్టెలు చేసుకుని తింటారు ఎందుకంటే చలినుంచి తట్టుకునే గుణం ఉండే ఆహారం కావడం వలన. పిల్లలకు నువ్వుపిండితో స్నానం చేయిస్తారు. ఇదికూడా యాంటి బ్యాక్టీరియాగా పని చేస్తుంది కాబట్టి....అన్నింటికి మించి ఇళ్లముందు ముగ్గులు వేస్తారు.

గొబ్బెమ్మలు పెడుతారు. ఇది వారంరోజుల నుంచి కనబడుతుంది. రెండో రోజు బెల్లం అన్నం పిండి వంటలు, భక్షాలు చేస్తారు. కొత్త పంటలు వస్తాయి వాటితో చేసుకుంటారు. బాగా రుచిగా ఉంటాయి. గాలిపటాలను గాల్లోకి వదలడం లాంటివి చేస్తారు. ఇవి తెలంగాణా ప్రాంతంలో ఎక్కువగా చేస్తారు. మూడో రోజుజు కనుమ పండగ ఇది పశువుల పండుగ...పశువులను అలంకరిస్తారు. ఎద్దుల బండ్ల పందాలు, కోళ్ల పందాలు కూడా కొన్ని ప్రాంతాల్లో చేస్తారు. కనుమ పండుగ మాంసం, మసాల వంటలు వండుకోవడం చేస్తారు.. తొలిపండుగ కావడం వల్ల అల్లుళ్లను అత్తారింటికి పిలుస్తారు. కొత్తబట్టలు తెచ్చుకుంటారు. మూడు రోజులిలా సాగుతుంది. ఆంధ్రప్రాంతంలో దీనిని మరింత కలర్‌ఫుల్‌గా చేసుకుంటారు.

**- శ్రీనివాసులు, టీచర్, పోలకల్ ఎంపిపి స్కూలు.**

# వణికిస్తున్న చలి

**ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో చలి పంజా విసురుతోంది. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగింది. రెండ్రోజుల కిందట రాత్రివేళల్లోనే చలి ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉదయం కూడా ప్రభావం చూపుతోంది. రాత్రి 9 నుంచి ఉదయం 8 గంటల వరకు బయటికి రావాలంటే ప్రజలు గజగజ వణికిపోతున్నారు. తెల్లవారుజాము నుంచి రోడ్లను మంచు కప్పివేస్తోంది. గతేడాదితో పోలిస్తే 3 నుంచి 5 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత తగ్గడంతో జిల్లా వాసులను చలి గజ గజ లాడిస్తోంది. చలిలో ఎక్కువగా తిరిగితే జలుబు, జ్వరం, దగ్గు వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. చలిలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. రాత్రి సమయాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఇంటి వద్దే ఉంటే మంచిదని చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు, ఆస్తమా, గుండె సంబంధ వ్యాధులు ఉన్న వాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. చలితో పాటు తెల్లవారుజామున మంచు ఎక్కువుగా ఉంటోంది. మంచులో రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వాకింగ్ చేసే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. చలి పెరుగుతుండటంతో ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లోను ఉన్ని దుస్తుల దుకాణాలు వెలిశాయి. నేపాల్‌కు చెందిన వారు ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో టెంట్లు వేసుకుని ఉన్ని దుస్తుల అమ్మకాలు చేస్తున్నారు. ప్రజలు చలి తీవ్రతను తట్టుకునేందుకు స్వెటర్లు, మంకీ క్యాప్లను కొనుగోలు చేస్తున్నారు.

**ప్రయివేట్ దోపిడీ**

పండుగ సీజన్ వచ్చిందంటే ప్రయివేటు ఆపరేటర్లు వసూళ్ల పండగ చేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా బస్సుల ఛార్జీలను పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. సంక్రాంతి పండుగతో పాటు వరుస సెలువులు రావడంతో ప్రయివేటు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పర్సు ఖాళీ కాక తప్పడం లేదు. బస్సు రూటుతో పని లేకుండా చార్జీలను రెట్టింపు చేసేసారు. అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా ఛార్జీలను నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కష్ణా బోర్డు కోసం ఉద్యమం..**

ఒకప్పటి రాజధాని అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో గుండ్రేవులతో పాటు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం కర్నూలులోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. బోర్డు సాధన కోసం తీవ్ర ఉద్యమం చేసేందుకు ఉద్యమకారులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా జలాల నుంచి హంద్రీనీవా పథకం ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుంది. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సైతం నీటిని పంపుతున్నారు. రాయలసీమకు నీటి పంపిణీలో సమన్యాయం జరగాలన్నా, స్థానిక నీటి అవసరాలు గుర్తించాలన్నా బోర్డు కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయాలని సీమ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

**అవీ..ఇవీ..అన్నీ..**

సభలు, ర్యాలీలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని నిరసనలు తీవ్రమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. పౌర సరఫరా శాఖ హమాలీల కూలీ రేట్లు పెంచుతూ జీఓ విడుదల చేయాలని జిల్లా వ్యాప్తంగా హమాలీలు నిరసన దీక్షలు చేపట్టారు. వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నివాళులు అర్పించారు. పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగనన్న తోడు కింద మహిళలకు రుణాలను పంపిణీ చేశారు.

# డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**- విజేతలకు బహుమతులు ప్రదానం**

**ప్రజాశక్తి - నంద్యాల**

నంద్యాల పట్టంలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా శనివారం నిర్వహించిన కబడ్డీ పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ పోటీలల్లో 40 జట్లు పాల్గొన్నాయి. మొదటి స్థానం శకునాల, రెండవ స్థానం నంద్యాల కాళికాంబ, మూడో స్థానం ఆళ్లగడ్డ ప్రజ్ఞ, నాలుగవ స్థానం వెలుగోడు జట్లు గెలుపొందినట్లు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. అనంతరం డివైఎఫ్ఐ కార్యాలయంలో బహుమతులు మొదటి విజేత శకునాల టీంకు డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు టి.రమేష్ కుమార్, రెండో విజేత నంద్యాల కాళికాంబ టీంకు జనసేన జిల్లా నాయకులు సుధాకర్, మూడవ విజేత ఆళ్లగడ్డ ప్రజ్ఞా టీంకు డివైఎఫ్ఐ మాజీ నాయకులు పుల్ల నరసింహలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు క్రీడలను దూరం చేసే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. కొత్తగా రాష్ట్రంలో ఉన్న స్టేడియంలన్నీ ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడం ప్లే మనీ ప్లే గ్రౌండ్ అనే నినాదాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. అలా చేస్తే క్రీడలకు క్రీడాకారులు దూరమయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మరెన్నో ఆటల పోటీలు నిర్వహిస్తామని, యువతీ యువకులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూనే వారి వెంట ఉంటామని తెలిపారు.

బహుమతులు అందజేస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు టి.రమేష్ కుమార్

# 20న రాష్ట్ర గవర్నర్ రాక

**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పి**

**ప్రజాశక్తి - పాణ్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ ఈ నెల 20వ తేదీ పాణ్యం మండలంలోని నెరవాడ గ్రామానికి విచ్చేస్తున్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డిలు శనివారం పరిశీలించారు. సివిల్ వర్క్స్, అప్రోచ్ రోడ్లు, భూమి చదును, షామియానా, భద్రత ఏర్పాట్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితర విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెరవాడ గ్రామంలోని సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ట్రైబల్ స్కూల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ ఈ నెల 20వ తేదీ పాణ్యం మండలంలోని నెరవాడ గ్రామంలో స్థానిక గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతచర్యలు, సభ ప్రాంగణంలో, చుట్టుపక్కల బారికేడ్లు ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాట్లు చేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చెయ్యాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి మహేశ్వర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్, పాణ్యం సిఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

విలేకరులతో మాట్లాడుతున్న బండి జయరాజు, బండి వెంకట రమణమ్మ

### సింగోటం జాతర భక్తులకు
## నదిపై బోటు సౌకర్యం కల్పించాలి : టిడిపి

**పగిడ్యాల :** తెలంగాణ రాష్ట్రంలో జరిగే సింగోటం జాతరకు భక్తులు వెళ్లేందుకు కృష్ణా నదిపై బోటు సౌకర్యం కల్పించాలని టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి బండి వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు బండి జయరాజు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని వారి స్వగృహంలో విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నో ఏళ్ల నుండి తెలంగాణలో జరిగే సింగోటం జాతరకు భక్తులు కృష్ణా నదిపై మూర్వకొండ ఘాటు, అర్లపాడు ఘాటు నుండి తరలి వెళ్లేవారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం నది పై బోటు ప్రయాణం నిషేధించడం విచారకమన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో వంద సంఖ్యలో భక్తులు జాతరకు వెళ్తారని తెలిపారు. బస్సులో వెళ్లాలంటే అధిక ఖర్చు అవుతుందని, పేద ప్రజలు వెళ్లలేరని చెప్పారు. నదిపై బోటులో ప్రయాణం చేయడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రజలు దైవదర్శనానికి వెళ్లే అవకాశం ఉందన్నారు. బోటు ప్రయణాలు నిషేధించడం వల్ల మరోపక్క నదిపై బోటు నడుపుకుంటూ జీవనం సాగించే వారు సైతం జీవనోపాధి కోల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నది పై బోటు ప్రయాణం నిషేధం ఎత్తివేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సింగోటం జాతరకు వెళ్లే భక్తులకు, ప్రజలకు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రక్తదాత గుండా రవి కుమార్‌కు సన్మానం

**ఆళ్లగడ్డ :** పట్టణానికి చెందిన వాసవి సంఘం అధ్యక్షులు, వికలాంగుల సేవా సమితి నాయకులు గుండా రవికుమార్ 48 సార్లు రక్తదానం చేశారు. వివేకానందుని జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని స్వామి వివేకానంద విశ్వ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివప్రసాద్ రక్తదాత గుండా రవికుమార్‌కు షీల్డ్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నీలకంఠేశ్వరం, త్రినేత్ర మోహన్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గుండా రవిని సత్కరిస్తున్న రిటైర్డ్ జడ్జి శివప్రసాద్

# అభివృద్ధి పనులు పూర్తి చేయండి : మంత్రి బుగ్గన

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

బేతంచెర్ల పట్టణ, మండల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. శనివారం బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిల ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆర్.బుక్కాపురం గ్రామ పరిధిలో రైల్వే డబల్ లైన్ పనులు జరుగుతున్న పరిసర ప్రాంతంలో ఆ గ్రామ ప్రజలకు దారి విషయంపై రైల్వే అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారని మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే మంత్రి స్పందించి బేతంచెర్ల తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డిని పిలిచి విషయాన్ని త్వరగా పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కొమ్మూరి కొట్టాల, బలపాల పల్లె, ముసలాయ చెరువు, ముద్దవారం, తలసికొండ, సీతారాంపురం, రంగాపురం తదితర గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులతో వారి వారి గ్రామాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలను తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, ఆర్‌అండ్‌బి ఇంజనీర్ గణేష్, శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి రంగస్వామి, రంగాపురం సర్పంచి గుమ్మగాళ్ల రాజు, గూని నాగేశ్వరరావు, గూని నాగరాజు, తిరుమలేశ్వర్ రెడ్డి, కోడె వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శేఖరయ్యా, శివయ్య, భాస్కర్, కుమార్ రెడ్డి, ఆదిలక్ష్మి బాయ్, మద్దమ్మ, ఎస్ కాజా హుస్సేన్, సముదాని భాష, తిమ్మయ్య, చిట్టే వేణుగోపాల్ రెడ్డి, సర్పంచి తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

## కాపు సంక్షేమ సేన క్యాలెండర్ ఆవిష్కరణ

**అవుకు :** కాపు సంక్షేమసేన క్యాలెండర్‌ను కాపు సంక్షేమ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి వెంకటేశ్వర్లు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి హరిలు శనివారం అవుకు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 27న శ్రీకృష్ణదేవరాయలు జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కునుకుంట్ల రామన్న, మిద్దె ప్రసాద్, గాజుల కృష్ణ కుమార్, కోనేటి అక్కప్ప, వెంకటేశు, వెంకటేశ్వర్లు, బలిజ యువత నాయకులు దోర్నిపాటి ప్రసాద్, దుర్నిపాటి నాగరాజు, గుడిపాటి అరవిందు, ఉయ్యాలవాడ భాస్కర్, మురళి, కునుకుంట్ల చిన్నస్వామి, గుడిపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## వాసాపురం వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు

**రుద్రవరం :** రుద్రవరం అప్పనపల్లి ప్రధాన రహదారి సమీపంలో వెలసిన వాసాపురం వెంకటేశ్వర స్వామికి శనివారం భోగి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి పాలాభిషేకం, కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల, గిద్దలూరు, ఆళ్లగడ్డ, గాజులపల్లి, రుద్రవరం చుట్టుపక్కల మండలాల నుంచి వందల వందలాది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదనరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట రంగనాయకుల శెట్టి, కోశాధికారి, కానాల ఈడిగ నరసింహులు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్త : ఎఇ

**ఆళ్లగడ్డ :** సంక్రాంతి పండుగ సెలవుల దృష్ట్యా పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలని విద్యుత్ శాఖ ఏఈ కంబగిరి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగురవేసేటప్పుడు విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు చిక్కుకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. మైదానాలలో, నిర్జన ప్రదేశాలలో పతంగులను ఎగురవేసుకోవాలని సూచించారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి

**- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**ప్రజాశక్తి - బనగానపల్లె**

సంక్రాంతి పండగ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కాటసాని నాగార్జున రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కాటసాని ఓబుల్ రెడ్డి, కాటసాని మేధా శ్రీ రెడ్డిలు ప్రారంభించారు. పోటీల్లో 150 మంది మహిళలు పాల్గొన్నారు. ముందుగా భోగి మంటలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు వెలిగించారు. అనంతరం కాటసాని జయమ్మ ముగ్గులను న్యాయ నిర్ణేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన పెద్ద కుమారుడు స్వర్గీయ కాటసాని నాగార్జున రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాంతిని పురస్కరించుకొని మహిళలను ప్రోత్సహించడానికి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాటసాని జయమ్మ మాట్లాడుతూ లలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయ కోసం కోటి రూపాయలతో ఐదు ఎకరాల స్థలాన్ని కొన్నామని, నిర్మాణం త్వరలోనే చేపడతామని చెప్పారు. ఎన్నికలు అనంతరం మొదటి బహుమతి డబుల్ డోర్ ఫ్రిజ్ సునంద, రెండవ బహుమతి సింగిల్ డోర్ ఫ్రిజ్ శారద, మూడవ బహుమతి టివి లక్ష్మీ శారద, నాలుగవ బహుమతి వాషింగ్ మెషీన్ సాయి భావన, ఐదవ బహుమతి రైస్ కుక్కర్ హైమావతి, లక్కీ డ్రిప్ ద్వారా ఇరవై వేలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్, పోటీల్లో పాల్గొన్న 150 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులను కాటసాని జయమ్మ ప్రదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వార్డ్ మెంబర్ కుమ్మరి సురేష్, డాక్టర్ రవి కుమార్, గాధం శెట్టి వేణుగోపాల్, చక్రపాణి, నూకల విశాలాక్ష్మి, నూకల వాసంతి, గుండా సుప్రజా, రూప, బండారు లలిత, స్వర్ణ లతా, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

**ఆళ్లగడ్డ :** పట్టణంలోని కాళికామాత ఆలయ ఆవరణలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి పర్వదినాల విశిష్టతను తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్న, భారతీ విద్యామందిరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ప్రమీలలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గెలిచిన వారికి వెండి కుంకుమ భరణిలను, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసపత్రాలను, బహుమతులను అందజేశారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్‌ఆచారి, ప్రధాన కార్యదర్శి చిన్నపుల్లయ్య ఆచారి, కోశాధికారి మోహానాచారి, గౌరవ అధ్యక్షుడు బాణాలగోపాల చారి, కమిటీ సభ్యులు కృష్ణమాచారి, బాల ఆంజనేయులు ఆచారి, సురేష్ ఆచారి, బాణాల పుల్లయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

**అవుకు :** అవుకు మండలంలో శనివారం సంక్రాంతి భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. పట్టణంలోని అతి పురాతన ఆలయమైన చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడం సతీష్, మేడం రవిశంకర్ భోగి మంటలను ఏర్పాటు చేశారు. స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. మొత్తం 36 మంది మహిళలు, ఇద్దరు పురుషులు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతిగా సుకన్య గ్రైండర్, ద్వితీయ బహుమతి శ్రావణి మిక్సీ, తృతీయ బహుమతి గ్యాస్ స్టవ్, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతిగా టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ అందజేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చల్లా విక్రాంత్ రెడ్డి, విజయ కుమారి, వాలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

**పగిడ్యాల :** పగిడ్యాలలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కెవిపిఎస్ జిల్లా నాయకురాలు గందం ఉసేనమ్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉశేనామ్మ మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బనగానపల్లె : ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ : బహుమతులు అందిస్తున్న విశ్రాంత జిల్లా జడ్జి

అవుకు : బహుమతులను అందిస్తున్న జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి

పగిడ్యాలలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ముగ్గురు వేస్తున్న యువతులు

# భోగి మంటల్లో జిఒ నెంబర్ 1

ప్రజాశక్తి - డోన్
జీవో నెంబర్ 1 రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జీవో నెంబర్ 1 కాపీని భోగిమంటల్లో వేసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధ్బంగా సిపిఎం పట్టణ, మండల కార్యద ర్శులు నక్కి శ్రీకాంత్, కే నాగరాజు మాట్లాడుతూ తక్షణమే జీవో 1ను ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి శివరాం, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి, ఉపాధ్యక్షులు శీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెలుగు విజయ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఇర్ఫానా బేగం, సునీల్ కుమార్, సిపిఎం తారకరామ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా, ఐద్వా మండల నాయకురాలు మా దేవి, సిపిఎం నాయ కులు నాగరాజు,సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

భోగిమంటల్లో విద్యుత్ చట్టం బిల్లులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

**మిడుతూరు :** మండలంలోని చింతలపల్లి గ్రామంలో సంక్రాంతి భోగిమంటల్లో నూతన విద్యుత్ చట్టం కాపీలను రైతు సంఘం నాయకులు దహనం చేశారు. రైతులకు కష్టాలు తీసుకువచ్చిన జీవోలు కనీసం ఈ పండుగ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలని రైతు సంఘం జిల్లా నాయకుడు వి రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి అన్నారు. రైతులు అతివృష్టి, అనావృష్టి వలన పంటలు దెబ్బ తినడమే కాకుండా నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రిజర్వాయర్ పనులను నిర్మించి రైతాంగానికి సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టిన విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై పెద్ద శివారెడ్డి, తిరుమలేశ్ రెడ్డి, స్వామి రెడ్డి, మహేంద్ర, నాగిరెడ్డి, పోస్ట్ కృష్ణారెడ్డి, వై నాగిరెడ్డి, పోతిరెడ్డి, రేవంత్ రెడ్డి, పి ఆదిశేషిరెడ్డి, శివరాముడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టం - 2020, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరుల హక్కుకు భంగం కల్పించే జీవో నెంబర్ ఒకటి కాపీలను భోగిమంటల్లో దహనం చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సిఐటియు టౌన్ కార్యదర్శి టీ గోపాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కార్యదర్శి టీ . గోపాల కృష్ణ, ఈ. భాస్కర్ గౌడ్, ఎన్ ఉపేంద్ర స్వామి నాయుడు, రైతు సంఘం నాయకులు పి నాగరాజు, ఈ. వెంకట, చిన్ని మీనిగ వెంకటేశ్వర్లు, కృష్ణ, మౌలాలి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భోగిమంటల్లో జిఒ 1 కాపీలను దహనం చేస్తున్న నాయకులు

## హెల్మెట్ ప్రతి ఒక్కరూ ధరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్
హెల్మెట్ రక్షణ కవచమని, ప్రతి ఒక్కరూ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి వాహనదారులకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చాలా ప్రమాదాలలో తలకు బలమైన గాయం కావడం వల్ల ఎక్కవ మంది చనిపోయారని, ఇందుకు ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరించకపోతే ఎంవి యాక్టు ప్రకారం జరిమానా విధిస్తామని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
**జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు :** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా ప్రజలకు జిల్లా ఎస్‌పి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## యాగంటిలో నంద్యాల జడ్జి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - బనగానపల్లె
మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నంద్యాల జడ్జి సుధాకర్ ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. జడ్జి రాకను పురస్కరించుకుని ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పూజారులు, సిబ్బంది పూర్ణకుంభాభిషేకంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జడ్జి సుధాకర్ ఉమామహేశ్వరులను దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది యాగంటిపల్లె మధు యాదవ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న బిసి సంక్షేమ సంఘ నాయకులు

## బిసి సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

- సల్లా నాగరాజు యాదవ్

ప్రజాశక్తి - చాగలమర్రి
రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధి కోసం ప్రత్యేక బిసి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సల్లా నాగరాజు యాదవ్ కోరారు. శనివారం స్థానిక బిసి సంక్షేమ సంఘ కార్యాలయంలో 2023 సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిసి లకు రాష్ట్రంలో దామాషా ప్రకారం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్నారు. బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు దూదేకుల మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, బాల దస్తగిరి, పీరయ్య, కార్యదర్శులు సురేష్, సాగర్, వీర మహేంద్ర ఆచారి, దూదేకుల హుస్సేన్, మంగలి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

## ఆలిండియా మహాసభను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల
బెంగళూరులో ఈ నెల 18 నుండి 22వ తేదీ వరకు జరిగే సిఐటియు 17వ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గాంధీచౌక్ సెంటర్లో ఆ సంఘం జెండాను జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ, ప్రజల సమస్యలను పరిష్కారం చేయకపోగా కార్మికులకు బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి యజమాన్లకు బానిసలుగా చేయాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందన్నారు. ఈ మహాసభకు ప్రపంచ కార్మిక సంఘాల నాయకులతో పాటు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, కోశాధికారి వెంకట లింగం, నాయకులు సుబ్బారావు, జైలాన్, నరసింహ, వెంకట్రావుతోపాటు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం

- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రాజకుమార్

ప్రజాశక్తి - ఆత్మకూరు
ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రభుత్వాల తీరుపై తిరగబడాలని ఎపి మాల మహానాడు అధ్యక్షులు యనముల రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరానగర్ సమీపంలో ప్రముఖ న్యాయవాది కార్యదర్శి రవికుమార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఆక్ట్-2013 2023 జనవరికి ముగియనుందని, ఆ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సగినాల సురేష్ సమతా సైనిక్ దళ్ నందికొట్కూరు అధ్యక్షులు తలారి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి కల్లుబండి నాగరాజు, సమతా సైనిక్ దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాల మహానాడు నాయకులు అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - పగిడ్యాల
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేటితరం విద్యార్థులను ఆదర్శమని పలువురు ఉపాధ్యాయుల అన్నారు. శనివారం మండలంలోని ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1998-99 బ్యాచి పూర్వ విద్యార్థి మహబుబ్ బాష అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం (గెట్టు గెదర్) నిర్వహించారు. ఈ సంరద్భంగా పలువురు మాట్లాడారు. 23 సంవత్సరాల త్వరువాత ఈ పాఠశాలలో చదివి ఇన్ని ఏళ్ళ తరువాత ఒకే చోట కలుసుకోవడం అభిందనీయమన్నారు. అనంతరం గురువుల పాదలు కడిగి ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుల తైమూర్‌బాష, పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి జడ్‌పి చైర్మన్ పరిశీలన

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల
మండలంలోని బోయ ఉప్పులూరు పంచాయతీ పరిధిలో జలజీవన్ మిషన్ పథకం కింద నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకులను జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి శనివారం పరిశీలించారు. అనంతరం డ్రైనేజిల పనులను పరిశీలించారు. అలాగే కల్వటాల పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలకు వెళ్లే రహదారి మధ్యలో రూ. 25 లక్షలతో నిర్మిస్తున్న పైపు కల్వర్టును పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వి క్రిష్ణారెడ్డి, నాగిశెట్టిపల్లి సర్పంచ్ ఈశ్వరయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, కలవటాల తిమ్మారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

# రావణ వాహనంపై భ్రమరాంబ, మల్లికార్జునులు

ప్రజాశక్తి - శ్రీశైలం
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రావణ వాహనంపై క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మూడవ రోజున ఆలయ ప్రాంగణంలోని అక్క మహాదేవి అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ను రావణ వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహించారు.
**మహా శివరాత్రి ఏర్పాట్లు పరిశీలన**
శ్రీశైలం క్షేత్రంలో అత్యంత వైభవంగా జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లను శ్రీశైలం దేవస్థానం ఇఒ లవన్న శనివారం పరిశీలించారు. భాగంగా లడ్డు ప్రసాదాల విక్రయ కేంద్రాలు, అన్నప్రసాద వితరణ భవనం, ఆర్జిత సేవా కౌంటర్లు, క్యూ కాంప్లెక్స్ మొదలైన వాటిని పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ప్రసాద విక్రయ కేంద్రాలు 15 వాటిని కంటే మరో ఎనిమిది విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్జిత సేవా కౌంటర్లు 24 గంటలు పని చేసే విధంగా డ్యూటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యూలైన్లలో తొక్కిసలాట జరగకుండా ఉండే విధంగా స్వచ్ఛంద సేవా సేవకులను,సెక్యూరిటీని ఉపయోగించుకోవాలని సూచించారు. క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న 16 కంపార్ట్మెంట్లు ఉచిత దర్శనానికి ఆరు కంపార్ట్మెంట్లు శీఘ్ర దర్శనానికి అనుమతించడం జరుగుతుందని అన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఇఒ, అధికారులు

**మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే శిల్పా**
శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్ళను శ్రీశైలం శాసనసభ్యులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శనివారం దర్శించుకున్నారు. స్వామి అమ్మవాలను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు ఎమ్మెల్యే శిల్పా చేరుకోగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచనం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా శేష వస్త్రాలను ప్రసాదాలను జ్ఞాపికను దేవస్థానం ఇఒ అందజేశారు.

దర్శనం అనంతరం ఎమ్మెల్యే ఇఒ, అధికారులు

# అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - చాగలమర్రి
మండలంలో సంక్రాంతి సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి . తెల్లవారుజాము నుండి ఇళ్ల ముందర రంగవల్లులతో, గొబ్బిళ్ళతో మహిళలు ముగ్గులను అలంకరించారు. దేవాలయాలకు వెళ్లి తమ ఇష్ట దేవతలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ గ్రామాన వాడవాడలా భోగి మంటలు వేసి యువతి యువకులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. గ్రామాల్లో హరిదాసులు, గంగి రెద్దులను ఆడించేవారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీధుల్లో ఊరేగించారు. ప్రతి గ్రామంలో కొత్త అల్లుళ్లతో , బంధువులతో సంద డిగా మారాయి.రైతన్నలు తాము పండించిన పంటలు ఇంటికి చేరుకోవడంతో సంక్రాంతి పండుగ వేడుకలను ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

.భోగి మంటలలో పాల్గొన్న మహిళలు

**జూపాడుబంగ్లా :** మండల వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పల్లెల్లో భోగి మంటల కాం తులు విరజి మ్మాయి. తెల్లవారు జాము నుంచే భోగి మంటలతో ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ చిన్నాపెద్దా సందడి చేశారు.

# ఘనంగా ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ప్రారంభం

## రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - గడివేముల
మండలంలోని బిలకల గూడూరు గ్రామపంచాయతీ మజర గ్రామమైన ఆర్లగడ్డలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎద్దుల ప్రదర్శన పోటీలను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ పోటీలకు దాదాపు 20 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు డాక్టర్ పేరెడ్డి ప్రభాకర్ రెడ్డి మొదటి బహుమతి, ఆర్కే రెడ్డి వంగూరు అనూష రెడ్డి రెండవ బహుమతి, టి పల్లవి మూడవ బహుమతి, జి నరసింహారెడ్డి నాలుగవ బహుమతి, అబ్దుల్ కలాం ఐదవ బహుమతి, రమణారెడ్డి.ఆరవ బహుమతి, తలారి వెంకటేశ్వర్లు ఏడవ బహుమతి, నాగేశ్వరరావు 8వ బహుమతిని ఆర్లగడ్డ గ్రామానికి చెందిన పెద్దలు వైసిపి నాయకులు రమణారెడ్డి. సర్వేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, సింగ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, గడివేముల వైఎస్ సర్పంచ్ బాల చిన్ని, ఎంపిటీసీ రామస్వామి, పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, బొల్లవరం భూపాల్ రెడ్డి, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా :** మండలంలోని తరిగోపుల గ్రామంలో అనంత నాగేశ్వర స్వామి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాల, సంక్రాంతి పర్వదినం సందర్భంగా న్యూ కేటగిరి సైజు వషభాల పోటీలు హోరాహోరిగా సాగాయి. ఈ పోటీలను గ్రామ చెందిన ఎం.వెంకటరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రారంభించి రైతులకు జాపికలు అందించారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.50 వేలు (దాత: ఎం.వెంకటరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్), రెండో బహుమతి రూ.40 వేలు(దాతలు: గ్రామ పెద్దలు, ప్రజలు), మూడో బహుమతి రూ.30 వేలు(దాత: కే.చంద్రమోహన్, టీచర్ రమేష్),4వ బహుమతి రూ.20 వేలు(దాత: తువ్వ శ్రీరాములు యాదవ్), 5వ బహుమతి రూ.10 వేలు(దాత: చాకలి శ్రీనివాసులు), 6వ బహుమతి రూ.5 వేలు( దాత: వడ్డె రంగస్వామి) ఇతర బహమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.కృష్ణారెడ్డి, ఎం.జయశేఖర్‌రెడ్డి, పి.గోపాల్‌రెడ్డి, పి.సురేష్‌కుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బల ప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

# క్రీడలతో మానసిక ఉల్లాసం : బుడ్డా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్
క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరిగి యువత ఆరోగ్యవంతంగా ఉంటారని శ్రీశైలం మాజీ శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దదేవలాపురం గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడల వల్ల గ్రామాల్లో సమైక్యత భావం పెరిగి వ్యవసాయ రంగంలో ఆరుగాలం కష్టం చేసిన ప్రజలు పండుగ సందర్భంగా అన్ని కష్టాలను మరిచి సంతోషాలతో ఉంటారని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో క్రీడలు ఏర్పాటు చేయడం ఎంతో మంచిదని ఆయన తెలిపారు. ఈ పోటీలను ఏర్పాటు చేసిన దేవపురం గ్రామ కమిటీ సభ్యులకు పెద్దలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ప్రసాద్, రామలింగం, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతను చెడు వ్యసనాలకు దూరం చేసేది క్రీడలకు సాధ్యమని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ తెలిపారు. శనివారం కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శివపురం గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి కొక్కెరంచ జట్టుకు రూ.7,016 రెండవ బహుమతి లింగాపురం జట్టుకు రూ.5,016 మూడవ బహుమతి నందికుంట జట్టుకు రూ.3,016 ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిపేది క్రీడలే అన్నారు. రానున్న రోజుల్లో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు శంకర్ గౌడ్, గ్రామస్తులు శివన్న గౌడ్, నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

గెలుపొందిన క్రీడాకారులతో దాతలు

## కానిస్టేబుల్ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోండి

కానిస్టేబుల్ నమూనా ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐ ప్రభాకర్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు

- సిఐ ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్
డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కానిస్టేబుల్ నమూనా పరీక్షను అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల టూ టౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నమూనా పరీక్ష కరపత్రాన్ని సిఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఇటువంటి ప్రతిభ, నమూనా పరీక్షలు అభ్యర్థులకు చాలా ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం వారికి అభినందనలు తెలిపారు. ఈ నమూనా పరీక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఈ నమూనా పరీక్ష పోటీ పరీక్షల నిపుణులు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష రుసుము 100 రూపాయలన్నారు. ఈ నెల 18న మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని చెప్పారు. వివరాలకు 7013054480, 6281225267 నెంబర్లను అభ్యర్థులు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, వినీత్, సాయి పాల్గొన్నారు.

## మద్దిలేటి స్వామి ఆలయ ఆదాయం రూ.1,80,096

ప్రజాశక్తి - బేతంచర్ల
మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు సమర్పించిన మొక్కుబడులు, స్వామివారి ప్రసాదము, షాపుల బాడుగలు వల్ల రూ. 1,80,096లు శనివారం వచ్చాయని ఆలయ ఇఒ పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామ చంద్రుడు తెలియజేశారు. స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం నంద్యాలకు చెందిన కృష్ణమూర్తి రమణమ్మల కుమార్తె డి శ్వేత స్వామివారికి రూ.40 వేలు, హైదరాబాద్ మదీనాగూడకు చెందిన తిరుపతయ్య కుమారుడు హర్ష రూ.25 వేలను విరాళంగా ఇచ్చినట్టు వారు తెలిపారు.

పనులు చేస్తున్న దృశ్యం

## ఆలమూరులో వీధి దీపాలు, కొళాయిలు ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం
మండలంలోని ఆలమూరు గ్రామపంచాయతీలో సర్పంచి పాణ్యం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పర్వదినం, అలాగే వారం రోజుల్లో గ్రామంలోకి లక్ష్మీనరసింహస్వామి పార్వేట పల్లకి రానున్న సందర్భంగా గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు పాణ్యం నాగేష్ మాట్లాడుతూ సుమారు మూడు లక్షల రూపాయల పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధుల్లో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. అలాగే గ్రామస్తులకు తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తగా తాగునీటి సరఫరా పైపులు ఏర్పాటు చేసి కుళాయిలు అమర్చామన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, దేవాలయ చైర్మన్ శూలం ప్రభాకర్, మాజీ సర్పంచ్ జయరాముడు, చెన్నయ్య, కమీటు హుస్సేని, పంచాయతీ కార్యదర్శి పాములేటి, విద్యుత్తు లైన్మెన్, గ్రామ వాలంటీర్లు, ప్రైవేట్ సిబ్బంది తోడ్పాటు అందించారని తెలిపారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్
వెంగళ్రెడ్డిపేట గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని సర్పంచ్ పల్లె నాగమణి భర్త పల్లె సోమశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో బ్లీచింగ్ చేయడం వీధులను శుభ్రంగా ఉంచడం, దోమల నివారణ కోసం ఫాగించేయడం జరిగిందని ప్రజలందరూ పారిశుధ్య కార్మికులకు సహకరించాలన్నారు. ఇంట్లో వెళ్లిన చెత్తను పారిశుద్ధ కార్మికులకు అందించి, గ్రామ ప్రజలందరూ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

# జిఒ 1 నియంత పాలనకు నిదర్శనం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతత్వ పాలనకు జీవో నెంబర్ 1 నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక జిఓ నెంబర్ 1 పత్రాలను, సిఎం ఫొటోను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఉన్న జీవోలను దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుల గొంతును నొక్కేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ జీవోను తెచ్చారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్, తెలుగు యువత నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్‌టి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణా నాయక్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, మండల ట్రెజరర్ ఖాదర్ భాషా, నాయకులు టిప్‌టాప్ కలాం, రాయలసీమ సలాం, అల్తాఫ్ హుస్సేన్, కార్యకర్తలు, బిసి అభిమానులు పాల్గొన్నారు. **డోన్ :** ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తున్నా సైకో ముఖ్యమంత్రి పోవాలని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు భోగి పండుగ సందర్భంగా పార్టీ నాయకులు 'సైకో పోవాలి', జీవో 1ను రద్దు చేయాలంటూ ప్లే కార్డులతో నినాదాలు చేస్తూ భోగి మంటల్లో జీవో 1 కాపీలను తగులబెట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన మూడేళ్ళలో రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలలో మన రాష్ట్రాం ఒకటవ స్థానంలో ఉందని, సైకో పాలనలో దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా మన ఆంధ్రా రాష్ట్రాన్ని మార్చేశారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు దేవరబండ వెంకట నారాయణ గౌడ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** మన రాష్ట్రానికి పట్టిన ధరిద్రం పోయి మంచి సుపరిపాలన అందించే చంద్రబాబు మళ్లీ రావాలని తెదేపా నంద్యాలమైనార్టీ నాయకులు కొలిమి ఉసేన్ వలి, పార్లమెంటరీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు, టీఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు అన్నారు. పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు ఆవరణలో తెదేపా ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రతులను మంటల్లో వేశారు. అనంతరం సైకో పోవాలి, సైకిల్ రావాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, కొలిమిషరీఫ్, నాయకులు ఓబులేసు, నరసింహారెడ్డి, వీరం రెడ్డి భాస్కరరెడ్డి, బషీర్, నాగూర్,నాగశేషు, అబ్దుల్లా, లాలయ్య, సంజీవరెడ్డి, వెంకటయ్య, ఖాజా, మదార్‌వలి,టైలర్ ఖాదర్ ,తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** జీవో నెంబర్ ఒకటిని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు భోగిమంటలలో జీవో కాపీలను వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, టిడిపి నాయకులు వేణుగోపాల్, సుబ్బరాజు, తదితరులు మాట్లాడారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జీవో 1ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్నా, తదితరులు పాల్గొన్నారు.

జీవో 01 కాపీలను తగలబెడుతున్న టిడిపి నేతలు

జీవో 01 కాపీలను తగలబెడుతున్న డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి